

# ఆర్టీసీలో ఎన్నికలు ఎప్పుడు?

- ట్రేడ్ యూనియన్ ఎన్నికలపై సర్కారు నిర్లక్ష్యం
- ప్రభుత్వ తీరుపై ఆర్టీసీ కార్మిక సంఘాల మండిపాటు
- మోటర్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యాక్ట్‌ను పట్టించుకోని సంస్థ

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ ఎన్నికల నిర్వహణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నది. ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఏప్రిల్‌లో కోర్టుకు సైతం 3 నెలల్లో ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పింది. ఆ తర్వాత కనీస చర్యలు తీసుకోకపోవడంపై కార్మికులు మండిపడుతున్నారు. గుర్తింపు సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఆరు కార్మిక సంఘాలు ఇటీవల రవాణాశాఖ కమిషనర్‌ను కలిసి కోరాయి. చివరిసారిగా 2016లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. అప్పుడు తెలంగాణ మజ్దూర్ యూనియన్ గెలిచింది. ఆ తర్వాత ఎన్నికలు జరగలేదు. మోటర్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యాక్ట్ ప్రకారం తప్పనిసరిగా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి. కానీ ఈ సర్కారు దానినీ పట్టించుకోవడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ప్రతి డిపోలో ఓ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటుచేస్తూ ఆర్టీసీ యాజమాన్యం కాలయాపన చేస్తున్నది. ట్రేడ్ యూనియన్ల స్థానంలో వెల్ఫేర్ కమిటీలు చట్ట విరుద్ధమని సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

### ఎన్నికలను అడ్డుకుంటున్నది ఎవరు?

ఎన్నికలు జరగకుండా యాజమాన్యంలో కీలకమైన స్థానంలో ఉన్న వ్యక్తి అడ్డుపడుతున్నారని కార్మిక సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ట్రేడ్ యూనియన్ ఉన్నప్పుడు ఆర్టీసీ రూ.2,500 కోట్ల అప్పుల్లో ఉంటే, ట్రేడ్ యూనియన్ లేకుండా ఎండీ పాలనలో రూ.10 వేల కోట్ల అప్పులకు సంస్థ చేరుకున్నదని తెలిపారు.

# స్థానిక ఎన్నికలపై కమిషన్ ఎఫెక్ట్

- ఈ నెలలో ముగియనున్న బీసీ కమిషన్ గడువు
- కొత్త కమిషన్ వస్తే ఇప్పట్లో ఎన్నికలు కష్టమే
- గడువు పొడిగిస్తేనే రిజర్వేషన్లపై త్వరగా నివేదిక



హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు విషయంలో కొత్త చిక్కుముడి వచ్చిపడింది. సుప్రీంకోర్టు సూచనల మేరకు ట్రిపుల్ టెస్ట్ నిర్వహించి నివేదిక ఇవ్వనున్న ప్రస్తుత బీసీ కమిషన్ గడువు ఈ నెలాఖరుతో ముగియనున్నది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహించడానికి కొత్త కమిషన్ వేయడం కంటే ప్రస్తుతం ఉన్న బీసీ కమిషన్ గడువును మరికొంత కాలం పొడిగిస్తేనే సాధ్యమవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కొత్త బీసీ కమిషన్ నియామకం జరిగి, వారు బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేయడం, సుప్రీంకోర్టు ట్రిపుల్ టెస్ట్ తీర్పుపై అవగాహన ఏర్పర్చుకోవడం, నివేదిక తయారీ, సంప్రదింపులు తదితర అంశాల ప్రక్రియ పూర్తి కావడానికి నెలల సమయం పడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాల్సి ఉన్నందున ప్రస్తుతం ఉన్న కమిషన్ గడువును పొడిగించడమే ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుత కమిషన్ ద్వారా ట్రిపుల్ టెస్ట్ నివేదిక తెప్పించుకొని వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. త్వరగా ఎన్నికలు నిర్వహించి పాలనను గాడిలో పెట్టాలని మాజీ ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. వెంటనే ఎన్నికలు నిర్వహించి, కేంద్రం నుంచి నిధులను సాధించుకొని స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని సూచిస్తున్నారు.

### ఇప్పటికే అధ్యయనం చేసిన కమిషన్

ప్రస్తుత బీసీ కమిషన్ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై ఇతర రాష్ట్రాల్లో పర్యటించిన ఆయా చోట్ల చేపట్టిన విధానాలు, ఎదురైన అనుభవాలు, ఇబ్బందులను తెలుసుకొన్నది. ఆయా రాష్ట్రాల బీసీ కమిషన్లు, ముఖ్యమంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతోనూ భేటీ అయి, వివిధ అంశాలను అధ్యయనం చేసింది. రాష్ట్రంలోనూ వివిధ బీసీ కుల సంఘాల నేతలతోనూ సమావేశమైంది. బీసీ సామాజిక వర్గాలకు చెందిన మేధావులు, ఉన్నత విద్యావంతులు, వివిధ శాఖల అధికారులతో అనేక సమావేశాలు నిర్వహించింది. రాష్ట్రంలో ట్రిపుల్ టెస్ట్ నిర్వహించడానికి సన్నాహాలనూ పూర్తి చేసింది. సమగ్ర అవగాహనతో ప్రస్తుత కమిషన్ సిద్ధంగా ఉన్నది. ఈ కమిషన్ ట్రిపుల్ టెస్ట్ నివేదిక ఇవ్వడానికే కనీసం రెండు నెలల సమయం పడుతుందని, ఆ తర్వాత దానిని ప్రభుత్వం ఆమోదించడం, సుప్రీంకోర్టుకు నివేదించడం, తదితర ప్రక్రియ పూర్తి కావడానికి మరికొంత సమయం పడుతుంది. అయితే ఈ నెలాఖరుతో ప్రస్తుత కమిషన్ గడువు ముగియనున్నది. ప్రభుత్వం కొత్త బీసీ కమిషన్‌ను నియమిస్తే కొన్ని నెలల సమయం పడుతుందని, దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో అసాధ్యమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

### కేంద్ర ఆర్థిక సంఘం నిధుల నిలిపివేత

జడ్పీ, మండల పరిషత్ పాలకవర్గాల పదవీకాలం ఇప్పటికే ముగిసింది. ఫిబ్రవరిలోనే పంచాయతీల పాలకవర్గం సమయం ముగిసింది. సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ఆర్థిక సంఘం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులను ఇప్పటికే నిలిపివేసింది. కొత్త కమిషన్ వేస్తే ఇంకా ఆలస్యమై ఇప్పట్లో నిధులు రావడం కష్టమేనని నిపుణులు చెప్తున్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతమున్న కమిషన్ గడువును మరికొంత కాలం పొడిగించి వెంటనే నివేదిక తెప్పించుకొని ఎన్నికలు నిర్వహించాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

# విద్యుత్తు సంస్థల్లో పదోన్నతుల పంచాయితీ!

- పదోన్నతుల్లేని బదిలీలపై సంఘాల అభ్యంతరం
- ఏకపక్ష బదిలీలను వ్యతిరేకిస్తూ ఆందోళనల బాట



హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర విద్యుత్తు సంస్థల్లో పదోన్నతుల పంచాయితీ తారాస్థాయికి చేరింది. విద్యుత్తు సంస్థలు, సర్కారు తీరును నిరసిస్తూ వివిధ సంఘాలు ఆందోళనకు సిద్ధమవుతున్నాయి. పదోన్నతులు ఇవ్వకుండా బదిలీలు చేపడితే ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమని ఆయా ఉద్యోగ సంఘాలు అల్టిమేటం జారీచేశాయి. ఇటీవలే విద్యుత్తు సంస్థల్లో ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధమైంది. తొలుత పదోన్నతులు కల్పించి, ఆ తర్వాతే బదిలీలు చేపట్టాలని ఉద్యోగ సంఘాల నేతలు యాజమాన్యాలను కలిసి వినతిపత్రాలు సమర్పించాయి. కానీ, ఇటీవల విద్యుత్తు సంస్థల అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జరిపిన సమీక్షలో కేవలం బదిలీలపైనే చర్చించారు. విద్యుత్తు సంస్థల యాజమాన్యాలు ప్రస్తుతానికి పదోన్నతులను పక్కనబెట్టి బదిలీలు చేపట్టేందుకు సమాయత్తం అవుతున్నాయి. మొత్తం ఉద్యోగుల్లో 40 శాతం మందిని బదిలీ చేసేలా మార్గదర్శకాలను రూపొందించారు. ఈ లెక్కన ట్రాన్స్‌కోలో ఎలక్ట్రికల్‌లో 508, సివిల్‌లో 51, టెలికాంలో 45 మంది చొప్పున బదిలీ అవుతారని ఓ నివేదికను సైతం సిద్ధంచేశారు. మార్గదర్శకాలు విడుదలవుతాయని అంతా భావించగా, సంఘాల నేతల అభ్యంతరాలు, హెచ్చరికలతో మార్గదర్శకాల విడుదల నిలిచిపోయింది.

### 25 వేల మందికి న్యాయం

పదోన్నతులతో 25 వేల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని సంఘాల నేతలు పేర్కొంటున్నారు. జేఎల్‌ఎం క్యాడర్‌లో 5 వేల మంది, ఆఫీసర్, ఇంజినీర్ క్యాడర్లల్లో 2 వేల మంది, 15 వేల మంది ఆర్టిజన్స్‌కు గ్రేడ్ మారి పదోన్నతులు దక్కుతాయి. పదోన్నతులు ఇచ్చేవరకు బదిలీల మార్గదర్శకాలను విడుదల చేయొద్దని అసోసియేషన్లు, సంఘాలు హెచ్చరించడంతో విద్యుత్తు సంస్థలు డోలాయమానంలో పడ్డాయి. పదోన్నతులు చేపట్టాలా? లేక బదిలీలు చేయాలా? అన్న విషయంపై తేల్చుకోలేక యాజమాన్యాలు సతమతం అవుతున్నాయి. మరోవైపు 1104, 327 వంటి ఉద్యోగ, కార్మిక సంఘాలు ఆందోళనలకు సిద్ధమవుతున్నాయి.

# క్రమబద్ధీకరణ కలేనా..?

**దశాబ్దాలుగా కాంట్రాక్ట్ వ్యవస్థలోనే ఆచార్యులు**

- 60 ఏండ్లు పూర్తవుతుండడంతో ఉద్యోగ విరమణలు..
- రెగ్యులర్ చేయాలంటున్న ఒప్పంద అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): ఆచార్యులు లేక కునారిల్లిన వర్సిటీలు.. ఇప్పుడు మరింత సంక్షోభం దిశగా అడుగులేస్తున్నాయి. ఇంత కాలం రెగ్యులర్ ఆచార్యులు ఉద్యోగ విరమణలు పొందగా, తాజాగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు సైతం విరమణలు పొందుతున్నారు. ఇదీ రాష్ట్రంలోని వర్సిటీల పరిస్థితి. 60 ఏండ్ల వయోపరిమితి పూర్తవడంతో పలువురు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉద్యోగ విరమణ పొందారు. మరికొంత మంది రెడీగా ఉన్నారు. ఇటీవల ఏకంగా 15 మంది వైదొలిగారు. అటు రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక, ఇటు కాంట్రాక్ట్ ఆచార్యులు సైతం ఉద్యోగ విరమణ పొందుతుండటంతో వర్సిటీల్లో బోధన గాడి తప్పుతున్నది.

### ఖాళీగా పోస్టులు..

రాష్ట్రంలో 2,888 టీచింగ్ ఫ్యాకల్టీ పోస్టులుంటే, 800 వరకు మాత్రమే రెగ్యులర్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నారు. మరో 2,044 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని 12 వర్సిటీల్లో 900 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు దశాబ్దాలుగా పనిచేస్తున్నారు. వీరు కూడా ఉద్యోగ విరమణ పొందుతుండటం విశేషం. ఉద్యోగ, వేతన భద్రత లేకపోవడంతో ఆయా కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నాయి. వీరిని రెగ్యులరైజ్ చేయాలని చేయాలని ప్రతిపక్షంలో ఉండగా కాంగ్రెస్ నేతలు గొంతు చించుకున్నారు. అధికారంలోకి వచ్చాక ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గతంలో అసెంబ్లీలో ప్రసంగిస్తూ.. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఆ విషయాన్నే పట్టించుకోవడం లేదు. ఇటీవల తమను క్రమబద్ధీకరించాలని కాంట్రాక్ట్ ఆచార్యులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన బాటపట్టారు. అయినా కాంగ్రెస్ సర్కారు పట్టించుకోలేదు. తామేమీ అనర్హులం కాదని, పీహెచ్‌డీలు, నెట్, సెట్ కలిగి ఉన్నామని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తున్నారు.



ఈ ఫొటోలో ఉన్న డాక్టర్ ఏ అనితాకుమారి నిజాం కళాశాల జువాలజీ డిపార్ట్‌మెంట్‌లో 24 ఏండ్లపాటు పనిచేసి 2023 సెప్టెంబర్‌లో 60 ఏండ్లు పూర్తవడంతో రిటైర్మెంట్ అయ్యారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు అందిన వేతనం తప్ప, ఉద్యోగ విరమణ సమయంలో ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు చేకూరకుండానే రిటైర్మెంట్ అయ్యారు.



డాక్టర్ డీ ధర్మతేజ ఓయూ బీఈడీ కాలేజీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. 25 ఏండ్లుగా కాంట్రాక్ట్ ఆచార్యుడిగా పనిచేస్తున్న ఇతను 60 ఏండ్లు నిండటంతో ఈ ఏడాది డిసెంబర్‌లో ఉద్యోగం నుంచి వైదొలగనున్నారు.

# దివ్యాంగులకు స్వతంత్రశాఖపై కదలికేదీ?

- ఏడాదిన్నర క్రితమే బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు
- మహిళా,శిశు సంక్షేమశాఖ నుంచి వేరు చేస్తూ నిర్ణయం
- కేంద్రం, పలు రాష్ట్రాల్లో స్వతంత్రశాఖలు
- రాష్ట్రంలో ఇప్పటికీ ఆచరణలోకి రాని వైనం



హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమశాఖను స్వతంత్రశాఖగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి ఏడాదిన్నర గడుస్తున్నా ఇప్పటికీ ఆచరణలో కలగానే మిగిలింది. సిబ్బంది కొరతను సాకుగా చూపుతూ ఇప్పటికీ మహిళా సంక్షేమశాఖలోనే వికలాంగులశాఖను కొనసాగిస్తుండటంపై దివ్యాంగుల నుంచి అసహనం వ్యక్తమవుతున్నది. సాంఘిక సంక్షేమశాఖలో భాగంగా ఉన్న వికలాంగుల సంక్షేమశాఖను 1983లో ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేశారు. కొందరు ఉన్నతాధికారుల అత్యుత్సాహం వల్ల ఈ శాఖను మహిళా శిశు సంక్షేమశాఖలో విలీనం చేశారు. మహిళాశిశు సంక్షేమశాఖ అధికారులు తమ శాఖ పథకాల అమలుపైనే శ్రద్ధ చూపుతున్నారు తప్ప, దివ్యాంగులను పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో దివ్యాంగుల శాఖను స్వతంత్రశాఖగా ఏర్పాటు చేయాలని నాటి సీఎం కేసీఆర్ నిర్ణయించారు. 2022 డిసెంబర్2న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వికలాంగుల శాఖ పేరు ను దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్‌జండర్ల సాధికారత సంస్థగా నామకరణం చేసింది. అయినా ఇప్పటికీ ఆ ఉత్తర్వులు అమలు కాలేదు.

### ప్రత్యేకశాఖలేక ఇబ్బందులు

10.46 లక్షల మంది దివ్యాంగులకు ప్రత్యేకశాఖ లేకపోవడంతో పలు పథకాలు, కార్యక్రమాల అమలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, సాధికారతశాఖ కిందనే ప్రత్యేక శాఖగా వికలాంగుల వ్యవహారాల శాఖను ఏర్పాటు చేసింది. మహారాష్ట్రతోపాటు పలు రాష్ట్రాలు కూడా ప్రత్యేక శాఖలను ఏర్పాటు చేశాయి. అదే బాటలో తెలంగాణ కూడా ప్రత్యేకశాఖగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ ఇచ్చింది. కానీ ఆచరణలో పరిస్థితి మారలేదు.

### అధికారుల కొరత సాకు..

**దివ్యాంగుల,** వయోవృద్ధుల, ట్రాన్స్‌జండర్ల సంక్షేమశాఖకు సమర్థవంతమైన సేవలందించడానికి జిల్లా స్థాయిలోనూ ప్రత్యేకంగా జిల్లా అధికారిని నియమించాల్సి ఉంది. క్యాడర్ స్ట్రెంత్‌ను పునఃపంపిణీ చేయడానికి ఉత్తర్వులను జారీ చేయాల్సి ఉన్నా ఇప్పటికీ చేయలేదు. వాస్తవంగా జిల్లాకు ఒక అడిషనల్ డైరెక్టర్, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినెంట్ మొత్తంగా ఐదుగురు సిబ్బంది, 33జిల్లాలకు కలిపి 165మంది కావాల్సి ఉంది. ఈ మేరకు పోస్టులను ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉంది. కానీ సిబ్బంది లేరనే సాకుతో దివ్యాంగులశాఖను యథావిధిగా మహిళాశిశు సంక్షేమశాఖ పరిధిలోనే కొనసాగిస్తున్నారు.

### శ్రీవారి దర్శనానికి 12 గంటలు

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): తిరుమలలో శ్రీవారి దర్శనం టికెట్ లేని భక్తులకు 12 గంటల్లో, ప్రత్యేక దర్శనం 4 గంటల్లో లభిస్తున్నది. 65,131 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా 30,998 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. హుండీలో రూ.4.66 కోట్లు వచ్చినట్టు టీటీడీ అధికారులు తెలిపారు. ఈ నెల 15 నుంచి 17 వరకు శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు జరుగనున్నాయి.

### ఏపీ ఎంబీబీఎస్ ప్రవేశాలకు నోటిఫికేషన్

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ, ప్రైవేటు వైద్య, దంత కళాశాల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో కన్వీనర్ కోటా ప్రవేశాల కోసం విజయవాడలోని ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. 16 వరకు http://apuhs&ugadmissions.aptonline.in దరఖాస్తు చేసుకోవచ్చు.

### 10 ఇండిపెండెంట్ ప్రత్యేక్య రైళ్లు : ఎస్సీఆర్

హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): కాచిగూడ-తిరుపతి, మచిలీపట్నం-వికారాబాద్ వంటి రైల్వే స్టేషన్ల మధ్య 10 ఇండిపెండెంట్ ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేసినట్టు శనివారం రైల్వే అధికారులు ప్రకటన జారీ చేశారు. ధనపూర్-బెంగళూరు స్టేషన్ల మధ్య మరో 10 ప్రత్యేక రైళ్లను పొడిగించినట్టు పేర్కొన్నారు.



# గూగుల్ మ్యాప్‌లో సర్కారు భూములు

- సర్వేకు రెవెన్యూ అధికారుల కసరత్తు
- పైలట్ ప్రాజెక్టుగా మేడ్చల్ -మల్కాజిగిరి
- ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో ఉన్నవెన్ని?
- కబ్జారాయుళ్ల లెక్క తేల్చనున్న సర్వే

మేడ్చల్, ఆగస్టు10(నమస్తే తెలంగాణ):గూగుల్ మ్యాప్‌లోనూ ప్రభుత్వ భూముల వివరాలు గుర్తించవచ్చు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు కసరత్తు చేస్తున్నారు. పైలట్ ప్రాజెక్టు కింద మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాను ఎంపిక చేసి ప్రణాళికను సిద్ధం చేశారు. ప్రభుత్వ నిబంధనలమేరకు కచ్చితమైన ప్రమాణాలతో జిల్లాలోని నిషేధిత భూములు, రక్షణశాఖ, అటవీశాఖ, సీలింగ్, అసైన్డ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల భూములను సర్వే చేయనున్నారు. గుర్తించిన భూములను కేఎంఎల్ మ్యాప్(గూగుల్)లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పక్కాగా పొందపరచనున్నారు. ఈ భూముల వివరాలు మండల, డివిజన్, జిల్లా స్థాయి కార్యాలయాలలో శాశ్వత రికార్డులుగా సిద్ధం చేసి భద్రపరచనున్నారు. హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో భూములకు అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ భూములను పరిరక్షణకు ఈ సర్వేను నిర్వహిస్తున్నట్టు రెవెన్యూ అధికారులు వెల్లడిస్తున్నారు.

### ప్రభుత్వ భూములపై సర్వే

ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారులు నిర్వహించనున్న సర్వేలో ప్రభుత్వ, అసైన్డ్ భూముల లెక్క తేలనున్నది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాలలో గత రెవెన్యూ రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూములు 5,195 ఎకరాలు ఉండగా అసైన్డ్ భూములు 11,201 ఎకరాలు ఉన్నాయి. పేదలకు అసైన్డ్ చేసిన భూములన్నీ రియల్టర్ల కబ్జాలో ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ భూములు ఉన్నాయా ? కబ్జాలో ఉన్నాయా? అనే దానిపైనా అధికారులు చెప్పలేకపోతున్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టనున్న సర్వేలో ప్రభుత్వ భూముల వివరాలు తెలిపోనున్నాయి. భూ పరిరక్షణకు టాస్క్‌ఫోర్స్ బృందాలు లేకపోవడంతో ప్రభుత్వ, అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైనట్టు ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ఆదాయంలో ఎదురులేని వెదురు

- పర్యావరణానికి మేలు.. కోట్ల మందికి జీవనోపాధి
- గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ వనరు
- ఒక్కసారి నాటితే 40 ఏండ్లు ఆదాయం
- విస్తీర్ణం పెంచడంపై అధికారుల దృష్టి



హైదరాబాద్, ఆగస్టు 10 (నమస్తే తెలంగాణ): పర్యావరణానికి మేలు చేస్తూ కోట్ల మందికి జీవనోపాధిని అందించేదిగా వెదురు చెట్లకు ఓ ప్రత్యేకత. అంతర్జాతీయ మార్కెట్‌లో అయినా, అటవీ గ్రామీణ ప్రాంతాల్లో అయినా ఇది ప్రధాన ఆదాయ వనరు. పోవాషియే కుటుంబానికి చెందిన వెదురులో 115 జాతులు, 1,400 ఉపజాతుల మొక్కలు ఉన్నాయి. కొన్ని జాతులు రోజుకి 30 సెంటీమీటర్ల చొప్పున పెరుగుతాయి. ఈశాన్య ప్రపంచంలో వెదురును పేదవాడి కలప, ఆకుపచ్చ బంగారం అని పిలుస్తారు. ఈ కలపను కట్టడాలు, పేపర్, హస్తకళల్లోనూ ఉపయోగిస్తారు. వీటి పెంపకానికి రసాయనాలు, పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ ఏవీ అవసరం ఉండదు. బీడు భూముల్లోనూ పెరుగుతుంది. అధిక వర్షాలప్పుడు మట్టి కొట్టుకుపోకుండా అడ్డుకుంటున్నది. వెదురు ఆకులు పశుగ్రాసంగా, సిలికాను మందుల తయారీలో ఉపయోగిస్తారు. వెదురు సామాన్లకు, ఫర్నిచర్‌కు, పరికరాలకు, షోకేస్ వస్తువులకు గ్లోబల్ మార్కెట్‌లో బాగా గిరాకీ ఉంది.

### కేంద్రం ప్రోత్సాహం..

కేంద్ర ప్రభుత్వం వెదురు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తుంది. చెట్టుకు రూ.120 వరకు సబ్సిడీ అందిస్తోంది. ఈ చెట్లను నాటితే 4 ఏండ్ల తర్వాత నుంచి లాభాలు పొందవచ్చు. ఒక్కసారి నాటితే 40 ఏళ్లు రాబడి వస్తుంది. హెక్టార్‌లో 1500 మొక్కలను నాటవచ్చు. ఒక్కో మొక్క ఐదు అడుగుల దూరం ఉండాలి. నాలుగేళ్ల తర్వాత నుంచి రూ.3 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకు పొందవచ్చు.

### థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో వెదురు గుళికలు

దేశ వ్యాప్తంగా థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడే కాలుష్యాన్ని నియంత్రణకు బొగ్గుకు బదులుగా వెదురు గుళికలు తప్పనిసరిగా వాడాలని కేంద్ర ఇంధన కొత్త విధానంలో పేర్కొన్నది. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు వినియోగం వల్ల ఏటా 21లక్షల టన్నులకుపైగా బొగ్గు వాయువు కార్బండయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలవుతోంది. దీంతో పర్యావరణ కాలుష్యం ఏర్పడుతోందని కేంద్ర విద్యుత్ శాఖ ఓ నివేదికలో తెలిపింది. అందుకే బొగ్గును కాల్చే సమయంలో ఏడు శాతం వెదురు గుళికల్ని వాడాలని జాతీయ ఇంధన విధానంలో కేంద్రం స్పష్టం చేసింది. అందుకే వెదురు సాగుకు ప్రోత్సాహం అందిస్తోంది.

### తెలంగాణలో వెదురు ..

దేశంలో 8 నుంచి 10 మిలియన్ టన్నుల వెదురు కొరత ఉంది. తెలంగాణ కూడా వివిధ రాష్ట్రాలకు వెదురును ఎగుమతి చేస్తోంది. రాష్ట్రంలో సహజసిద్ధంగా రెండు రకాల వెదురు జాతులు ఉన్నాయి. డెండ్రోకాలమస్ స్ట్రిక్టస్, బాంబుసా అరుండినేసియా అనే రకాలు రాష్ట్రంలోని అడవుల్లో పెరుగుతున్నాయి. జాతీయ వెదురు మిషన్ కింద, తెలంగాణ ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లా ముధోల్‌లోని వెదురు ప్రదర్శన క్షేత్రంలో నాలుగు జాతులను నాటింది. ఈ నాలుగు జాతులు.. డెండ్రోకాలామస్ లాటిఫ్లోరస్, బాంబుసా బాల్కోవా (మధ్యస్థ పెరుగుదల), డెండ్రోకాలమస్ బ్రాండిసి (నెమ్మదిగా వృద్ధి చెందడం), బంబుసా తుల్డా (వేగవంతమైన పెరుగుదల)- నీటిపారుదల పరిస్థితులలో చాలా బాగా పని చేస్తున్నాయి. ముధోల్ వ్యవసాయ క్షేత్రం అధికారులు ఈ పంటల సాగును ప్రోత్సహిస్తున్నారు.


ALL TIME CLASSIC MOVIE




సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.30,11.00,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ 70 ఎ/సి - కాచిగూడ 8.00,11.15,2.30,6.00,9.30
దేవి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30AM సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00AM

సంధ్య 35- ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,6.00,9.15
మల్లికార్జున - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 7.30,2.45,6.45,9.45
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి 7.30,11.30,2.30,6.30,9.30
భ్రమరాంబ - కూకట్‌పల్లి 7.45,11.30,2.45,6.30,9.45
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.30,6.00,9.15
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.30,6.00,9.15
సాయిరంగ - మియాపూర్ 7.30,11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 7.30,11.00,2.30,6.00,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 8.00,6.15,9.45PM

రామకృష్ణ 35 - అబిడ్స్ 6.00,9.15PM
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 7.3011.00,6.00PM
విజేత ఎ/సి - బోరబండ 11.002.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.15,6.00,9.15
సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.15,2.45,6.00,9.15
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 7.30,11.00,2.15,6.00,9.15
సాయిరామ్ - మల్కాజ్‌గిరి 8.00,11.30,2.30,6.30,9.45
శ్రీరాములు - మూసాపేట్ 8.0011.30,2.45,6.30,9.30
తాళ్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 8.00,11.15,2.30,6.00,9.15

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 6.30PM
రంగ - జీడిమెట్ల 2.00,9.15
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 8.00,11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 7.45,11.00,2.15,6.00,9.15
గణేష్ ఎ/సి - శంషాబాద్ 8.00,11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.152.15,6.15,9.15
విఎల్ఎస్ శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.152.15,6.15,9.15

PVR సెంట్రల్‌మాల్- పంజాగుట్ట 10.00,2.00,6.00,10.00
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,2.00,6.00,10.00
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,7.00,11.00
PVR పివిఆర్- ఎర్రమంజిల్ 11.20,6.30,10.30
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.00,2.00,6.00,10.00
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,11.00,6.00,10.00
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.30,2.30,6.30,10.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.00,12.40,3.30,6.00,10.00
INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.15,6.00,10.00
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.00,3.05,6.00,10.00
AMR ఎఎంఆర్- మౌలాలి 10.00,1.30,5.00,9.00
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ 9.00,12.30,4.00,7.30,10.55
MOVIETIME స్కైమాల్-సనత్‌నగర్ 11.00,2.30,6.00,9.30

MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.0012.30,4.00,7.30,10.55
Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి 9.00,12.25PM
Cinépolis CCPL- మల్కాజ్‌గిరి 9.00,12.25,4.00,7.35,11.10
Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ 7.20,10.55PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.35,7.35,11.10
Cinépolis సుధ - శాలిబండ 6.25PM
లక్ష్మినరసింహ- మియాపూర్ 11.00,2.45,6.30,10.15
ASIAN సినీ స్క్వేర్ -ఉప్పల్ 10.00,1.20,4.10,7.35,10.30
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 9.35,10.45,12.50,1.55,4.05 4.10,7.20,7.35,10.35PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.10,1.30,4.00,7.30,10.50
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.05,12.35,3.55,7.15,10.30
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 9.50,10.00,10.00,10.15,12.05, 3.30,4.00,6.55,7.05,10.20,10.30

ASIAN ఎంక్యూబ్- అత్తాపూర్ 10.00,1.15,4.15,7.15,10.35
సినీమార్ట్- ఆర్.సి.పురం 10.20,1.25,4.30,7.20,10.35
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00PM
ASIAN ఏషియన్‌రాధిక- కాప్రా 10.15,4.15,7.20,10.35
లక్ష్మీకళ - మూసాపేట్ 7.40,7.45,7.50,8.00, 11.15,2.40,6.10,9.40
PRASADS ప్రసాద్- ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.00,9.00,10.00,11.15, 1.20,5.15,7.10,10.30
JP జెపి ఎ/సి - చందానగర్ 10.00,1.05,4.20,7.20,10.40
విజయలక్ష్మి-ఎల్‌బినగర్ 12.45,4.00,7.15,10.30
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.05,1.25,4.15,7.40,10.40
షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,2.30,6.15PM
GPR జిపిఆర్-కూకట్‌పల్లి 10.00,1.25,7.35,11.00

వరంగల్ జిల్లా
పివిఆర్ యస్2 - వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
అశోక ఎ/సి - హన్మకొండ
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణకళామందిర్ - జనగాం
ఖమ్మం జిల్లా
ఏషియన్ శ్రీనివాస - ఖమ్మం
ఉదయభాస్కర్ - భద్రాచలం
మహేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
సీతారామ ఎ/సి - మణుగూర్
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి

కరీంనగర్ జిల్లా
మమత ఎ/సి - కరీంనగర్
ముక్తాశ్రీనివాస - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
నటరాజ్ 70 ఎ/సి - సిరిసిల్ల
శ్రీరామ ఎ/సి - జగిత్యాల
నిజామాబాద్ జిల్లా
పివిఆర్ వేణు - నిజామాబాద్
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రియా 70 - కామారెడ్డి
మహబూబ్‌నగర్ జిల్లా
ఎవిడిసినిమాస్ - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్

సాయిబాబా - షాద్‌నగర్
శ్రీనివాస 70 ఎ/సి - జడ్చర్ల
అశోక ఎ/సి - కల్వకుర్తి
శ్రీరామ ఎ/సి - వనపర్తి
SVC వెంకటేశ్వర గద్వాల్
నల్గొండ జిల్లా
తిరుమల ఎ/సి - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస ఎ/సి - కోదాడ
మనోజ్ ఎ/సి - దేవరకొండ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
సాయిబాబా - హుజూర్‌నగర్
ఆదిలాబాద్ జిల్లా
నటరాజ్ ఎ/సి - ఆదిలాబాద్
శ్రీనివాస ఎ/సి - మంచిర్యాల

SVC జెమిని - మంచిర్యాల
రామకృష్ణ ఎ/సి - బెల్లంపల్లి
తిరుమల ఎ/సి - నిర్మల్
మెదక్ జిల్లా
సాయిదత్త 70 ఎ/సి - మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
మహేశ్వరి - జహీరాబాద్
మహేశ్వరి - సదాశివపేట్
సితార ఎ/సి - సంగారెడ్డి
రంగారెడ్డి జిల్లా
లక్ష్మి ఎ/సి - తాండూర్
శైలజ ఎ/సి - వికారాబాద్
రాయచూర్
మీరజ్ ఎ/సి - రాయచూర్
పద్మనాభ ఎ/సి - రాయచూర్

GLOBAL CINEMAS LLP